https://vijayamdaily.com
విజయం
పేజీలు : 08
• అక్షర సమరానికి నాంది..
ఖమ్మం
భద్రాద్రి
కొత్తగూడెం
ఆదివారం / మార్చి 05 / 2023
https://vijayamdaily.com



# పాలేరు అభ్యర్థి ఎవరు..?



## ఆమెనా..? అతడా..?

- ప్రకటిస్తారా..? మద్దతిస్తారా..?
- అన్ని నియోజకవర్గాల్లో అభ్యర్థులను ప్రకటించిన పొంగులేటి
- అసక్తిగా ఎదురుచూస్తున్న జనం
- నేడు తిరుమలాయపాలెంలో పాలేరు నియోజకవర్గ ఆత్మీయ సమ్మేళనం
- భారీ జన సమీకరణకు ప్లాన్ చేస్తున్న నాయకత్వం

6లో..

అందరి చూపు ఆయన వైపు మళ్లింది.. ఆయనేం చేస్తారా..? ఏ పార్టీలోకి వెళ్తారా..? ఎవర్ని అభ్యర్థిగా ప్రకటిస్తారా..? అనే ఉత్కంఠ జనాల్లో కనిపిస్తోంది.. ప్రతి అడుగును ప్రజలు, ప్రభుత్వం, నాయకులు నిశ్చితంగా గమనిస్తున్న పరిస్థితి కనిపిస్తోంది.. ఆయన మైకు పట్టుకుంటే ఏం ప్రకటన వస్తుందోననే ఆశతో ఆత్రుత్తగా ఎదురుచూస్తున్న పరిస్థితి యావత్తు తెలంగాణ రాష్ట్రంలో కనిపిస్తోంది.. నాలుగు నియోజకవర్గాలకు అభ్యర్థులను ప్రకటించిన పొంగులేటి పాలేరులో జరగబోయే ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమంలో అభ్యర్థిని ప్రకటిస్తారా..? లేదా..? అనే సందేహాలు మొదలైయ్యాయి.. ఇప్పటికే పాలేరు నియోజకవర్గం నుంచి ఇద్దరు అభ్యర్థులను రంగంలోకి తీసుకొచ్చిన పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అందులో ఎవర్ని అభ్యర్థిత్వాన్ని ఖారారు చేస్తారా..? లేదంటే ఆమెకు మద్దతు ప్రకటిస్తారా..? అనే విషయంపై సర్వత్ర సందేహాలు నెలకొన్నాయి. ప్రజలు కూడా ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న పరిస్థితి కనిపిస్తోంది. మరీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి నాలుగు నియోజకవర్గాల్లో ప్రకటించిన విధంగానే పాలేరులో ప్రకటిస్తారా..? పరిస్థితుల కోసం ఎదురు చూస్తారా..? అనే అంశంపై విజయం ప్రతినిధి అందించే ప్రత్యేక కథనం..



### పాలించడం మనకు

## చేతకాదా..?

- ప్రజలందరు ఈ ప్రాంతబిడ్డలైనప్పుడు.. నాయకులు పరాయివాళ్లు కావాలా..?
- సంచలన వ్యాఖ్యలు చేసిన పాలేరు ఎమ్మెల్యే కందాళ
- సేవచేయాలనేదే నా అభిమతం
- ఆశీర్వదిస్తే మరింత అభివద్ధి చేసి చూపిస్తా
- చేగొమ్మలో జరిగిన సమావేశంలో సంచలన ప్రకటన
- గ్రామంలో ముమ్మరంగా పర్యటించిన ఎమ్మెల్యే

6లో..

### సర్కార్ బడుల అభివృద్ధే

## మా లక్ష్యం

- నాణ్యమైన విద్య.. ఇంగ్లీషు బోధన ప్రభుత్వ లక్ష్యం
- పాఠశాలలను అభివృద్ధి చేసేందుకు మనఊరు-మనబడి పథకం అమలు
- రాష్ట్రంలో 26,065 పాఠశాలల అభివృద్ధి కోసం భారీగా నిధులు మంజూరు చేశాం
- స్పష్టం చేసిన రాష్ట్ర మంత్రి పువ్వాడ అజయ్ కుమార్
- బస్తీ పాఠశాలలను ప్రారంభించిన మంత్రి పువ్వాడ, కలెక్టర్

6లో..

ఖమ్మంప్రతినిధి, మార్చి 4(విజయం న్యూస్):

రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి కోసం తీసుకొచ్చిన పథకం మన ఊరు-మన బడి/మన బస్తి-మన బడి అని, అందులో భాగంగా అన్ని ప్రభుత్వ పాఠశాలలలో అన్ని మౌళిక సదుపాయాలు కల్పించి అభివృద్ధి చేయడం జరుగుతుందని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ అన్నారు.



# మహిళలు వ్యాధుల భారిన పడకుండా పరీక్షలు చేయండి

**మార్చి8న వంద ఆరోగ్య మహిళ కేంద్రాలను ప్రారంభించాలి**

**వీడియోకాన్ఫరెన్స్ రాష్ట్ర మంత్రి హరీష్ రావు**

**ఖమ్మం, మార్చి 4(విజయం న్యూస్):**

మహిళలు వ్యాధుల బారిన పడకుండా వారికి ముందస్తుగా పరీక్షలు నిర్వహించి తగిన చికిత్స అందించేందుకు ప్రభుత్వం మార్చి 8న మహిళా దినోత్సవం నాడు వంద ఆరోగ్య మహిళ కేంద్రాలను ప్రారంభించనుందని, ప్రతి మంగళవారం ఈ కేంద్రాలలో మహిళలకు పరీక్షలు నిర్వహించి తదుపరి చికిత్స అందించేందుకు చర్యలు తీసుకుంటారని రాష్ట్ర ఆర్థిక, వైద్య, ఆరోగ్య శాఖల మంత్రి తన్నీరు హరీశ్ రావు అన్నారు. శనివారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ఆర్థిక, వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి హరిష్ రావు, రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, రాష్ట్ర సీఎస్ శాంతికుమారి లతో కలిసి ఆరోగ్య మహిళ, సిపిఆర్ శిక్షణ, కంటి వెలుగు, వడ్డీ లేని రుణాలు, తదితర అంశాల పై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షా సమావేశం నిర్వహించారు. ఐడిఓసి లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్, పోలీస్ కమీషనర్ విష్ణు ఎస్. వారియర్, అదనపు కలెక్టర్లు స్నేహాలత మొగిలి, ఎన్. మధుసూదన్, ఖమ్మం మునిసిపల్ కమీషనర్ ఆదర్శ్ సురభి లతో కలిసి ఈ వీడియో సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి హరీష్ రావు మాట్లాడుతూ, ఇటీవల కాలంలో రాజేంద్రనగర్ లో ట్రాఫిక్ పోలీస్ కానిస్టేబుల్ సిపిఆర్ నిర్వహించడం వల్ల రాజశేఖర్ అనే వ్యక్తి ప్రాణాలు కాపాడటం జరిగిందని, కరోనా తరువాత కారణాలు తెలియకుండా వయస్సుతో నిమిత్తం లేకుండా చాలా మంది ఆకస్మికంగా గుండె పోటు వచ్చి చనిపోతున్నారని, ఇటీవల ఆదిలాబాద్ జిల్లాలో 19 సంవత్సరాల యువకుడు పెళ్లి వేడుకలో మరణించారని, సిపిఆర్ చేయడం వల్ల ఆకస్మికంగా గుండె పోటు వచ్చే వారిలో 50% మంది ప్రాణాలు కాపాడవచ్చని తెలిపారు. వైద్య శాఖ అంచనా ప్రకారం తెలంగాణ రాష్ట్రంలో సంవత్సరానికి 24 వేల మంది ఆకస్మిక గుండె పోటు తో



చనిపోతున్నారని, వీరిలో సగం మందిని కాపాడే అవకాశం సిపిఆర్ ద్వారా లభిస్తుందని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 2 లక్షల మందికి సిపిఆర్ శిక్షణ అందించాలని, హెల్త్ వర్కర్స్, స్వశక్తి మహిళా సంఘాలు, ఆర్టిసి సిబ్బంది, పోలిస్ సిబ్బంది, షాపింగ్ మాల్స్ , అపార్ట్మెంట్ నిర్వాహకులు, టీచర్స్ మొదలగు వివిధ వర్గాల ప్రజలకు శిక్షణ అందించడం జరుగుతుందని, ప్రతి జిల్లాలో మార్చి 13 నుంచి సిపిఆర్ శిక్షణ ప్రారంభించాలని , స్థానిక మంత్రులు, ఎమ్మెల్యేలను భాగస్వామ్యం చేయాలని మంత్రి తెలిపారు. జిల్లాలో సిపిఆర్ శిక్షణ అందించేందుకు ప్రతి జిల్లాకు 5 నుంచి 7 గురు మాస్టర్ ట్రైయినర్లను అందుబాటులో ఉంచి ప్రతి రోజూ కనీసం 300 మందికి శిక్షణ అందించేలా కలెక్టర్ లు పర్యవేక్షణ చేయాలని, జిల్లాలో మండల స్థాయిలో శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలని మంత్రి సూచించారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 1200 ఆరోగ్య కేంద్రాలలో ఏఈడీ యంత్రాలను 18 కోట్లు ఖర్చు చేసి ఏర్పాటు చేస్తామని మంత్రి పేర్కొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఇప్పటి వరకు 63.82 లక్షల మంది ప్రజలకు కంటి పరీక్షలు నిర్వహించి 11.42 లక్షల మందికి రీడింగ్ కళ్ళద్దాల పంపిణీ, 8.02 లక్షల మందికి ప్రిస్క్రిప్షన్ కళ్ళద్దాలను అందించుటకు ఆర్డర్ చేశామని అన్నారు. జిల్లాలో ప్రిస్క్రిప్షన్ కళ్ళద్దాలను సకాలంలో పంపిణీ చేయాలని, కలెక్టర్ లు ప్రతి రోజూ వీటిని పర్యవేక్షించాలని, ప్రతి రోజూ ప్రతి శిబిరానికి కనీసం 100 మంది వచ్చేలా ప్రణాళిక తయారు చేసుకోవాలని మంత్రి తెలిపారు. మార్చి 8న మహిళా దినోత్సవ సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా 100 ఆరోగ్య కేంద్రాలలో ముందస్తుగా ఆరోగ్య మహిళా కేంద్రాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని, భవిష్యత్తులో వీటిని మరింత విస్తరిస్తామని మంత్రి హరిష్ రావు తెలిపారు. ఆరోగ్య మహిళ క్రింద ప్రతి మంగళవారం 100 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, కమ్యూనిటీ హెల్త్ సెంటర్, బస్తిదవాఖానాలో మహిళల కోసం ప్రత్యేక క్లినిక్ ఏర్పాటు చేస్తామని అన్నారు. ఈ క్లినిక్ లో మహిళల కు 8 ప్యాకేజీ లో 57 రకాల పరీక్షలను చేయడం జరుగుతుందని, ప్రాథమిక డయాగ్నాస్టిక్, క్యాన్సర్ స్క్రీనింగ్, వెయిట్ మేనేజ్మెంట్, మైక్రో న్యూట్రిషన్ డెఫిషియన్సీ, సెక్సువల్ ట్రాన్స్ మిటెడ్ ఇన్ఫెక్షన్, పిసిఓడి, రుతుస్రావ సమస్యలు, ఇన్ ఫెర్టిలిటీ మేనేజ్మెంట్, మెనోపాజ్ మేనేజ్మెంట్, ఐవి, యూటిఐ%డ%పెల్విక్ ఇన్ ఫ్లమేంటరి డిసిజెస్ వంటి అంశాలు పరీక్షించడం జరుగుతుందని తెలిపారు. రాష్ట్రంలో 26 జిల్లాలలో తెలంగాణ డయాగ్నిస్టిక్ అందుబాటులో ఉన్నాయని, ఏప్రిల్ చివరి నాటికి మరో 7 జిల్లాలో ఏర్పాటవుతాయని అప్పటి వరకు సమీప జిల్లాకు లింక్ చేశామని, శాంపిల్ ఇతర జిల్లా కేంద్రాలకు తరలించేందుకు అదనపు వాహనాలు సిద్ధం చేయాలని మంత్రి సూచించారు. మహిళలలో ఉన్న పోషకాల లోపం నివారణ కోసం క్లినిక్ లో డీ3, బీ12 తో పాటు ఇతర పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని, అవసరమైన మందులు ఉచితంగా అందిస్తామని అన్నారు. బరువు సంబంధించిన అంశంలో న్యూట్రిషన్ సూచించి, అవసరమైన యోగా, వ్యాయమాలకు సంబంధించిన వీడియో అందజేస్తామని అన్నారు. మహిళా క్లినిక్లో క్యాన్సర్ స్క్రీనింగ్ జరుగుతుందని, అనుమానితులకు, లక్షణాలు ఉన్న వారికి జిల్లా స్థాయిలో మామోగ్రామ్, బయాప్సి, పాప్స్ మీర్, కోల్పోస్కోపి పరిక్షలు నిర్వహించి, క్యాన్సర్ నిర్ధారణ జరిగితే నిమ్స్ ఎంఎన్ జే లో చికిత్స అందించడం జరుగుతుందని తెలిపారు. మహిళా క్లినిక్ కు వచ్చే పేషెంట్ల వివరాలు ప్రత్యేక యాప్ లో నమోదు చేయడం జరుగుతుందని, వీటిని రిఫరల్ ఆసుపత్రికి లింక్ చేస్తామని, జిల్లా ఆసుపత్రిలో ఇబ్బందులు కల్గకుండా హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయాలని మంత్రి సూచించారు. జిల్లాలో త్వరితగతిన సబ్ సెంటర్ భవన నిర్మాణ పనులు, ఇతర మరమ్మత్తు పనులు పూర్తి చేయాలని మంత్రి సూచించారు. మహిళా దినోత్సవం నాడు 2 సంవత్సరాల పెండింగ్ వడ్డి లేని రుణం బకాయిలు రూ. 650 కోట్ల నిధులు విడుదల చేయడం జరుగుతుందని, జిల్లా స్థాయి వేడుకలలో గ్రామీణ సంఘాలకు , మెప్మా సంఘాలకు చెక్ లు అందించాలని మంత్రి తెలిపారు. రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల మంత్రి ఎర్రబెల్లి దయాకరరావు మాట్లాడుతూ, మహిళా దినోత్సవం నాడు వడ్డీ లేని రుణాలకు సంబంధించి చెక్కులను పంపిణీ చేయాలన్నారు. అభయహస్తం త్వరలో మంజూరు చేస్తామన్నారు. కంటి వెలుగు కార్యక్రమం విజయవంతంగా జరుగుతుందని, దీనికి సర్వత్రా మంచిపేరు వస్తున్నదని మంత్రి అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాలు బాగా జరుగుతున్నాయని, అందులో సాధారణ ప్రసవాలె ఎక్కువగా అవుతున్నాయని ఆయన అన్నారు. అనంతరం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి జీవో 58, 59, 76, సోషల్ వెల్ ఫెర్ భూములు, డబల్ బెడ్రూం ఇండ్లు, పోడు భూముల పట్టాలు, ఆయిల్ పామ్ సాగు, తెలంగాణ కు హరితహారం తదితర అంశాలపై సమీక్ష చేసి, లక్ష్యాలను త్వరితగతిన పూర్తిచేయాలని కలెక్టర్లను ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ మాట్లాడుతూ, ఆదేశాల మేరకు చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. జీవో 58 కు సంబంధించి పట్టాలు డౌన్లోడ్ చేసి, సిద్ధంగా ఉంచినట్లు, పంపిణీ ప్రారంభించనున్నట్లు తెలిపారు. జీవో 59 కు సంబంధించి 107 దరఖాస్తులవారు పూర్తి మొత్తం చెల్లించారని, మిగతా డిమాండ్ మొత్తం నెలాఖరుకు వసూలు చేయనున్నట్లు ఆయన అన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో డిఆర్డీఓ విద్యాచందన, డిఆర్వో ఆర్. శిరీష, జిల్లా వ్యవసాయ అధికారిణి విజయనిర్మల, జిల్లా ఉద్యానవన అధికారిణి అనసూయ, జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారిణి డా. బి. మాలతి, అదనపు డిసిపి ఎస్. సి. బోస్, ఆర్డీవోలు రవీంద్రనాథ్, సూర్యనారాయణ, అధికారులు పాల్గొన్నారు.

# జర్నలిస్ట్ కుటుంబానికి ఎంపీ వద్దిరాజు చేయూత

**పాశం వెంకటేశ్వర్లు ఇంటికి వెళ్లి పరామర్శించిన ఎంపీ వద్దిరాజు**

**సర్జరీ చేసిన డాక్టర్లకు ఫోన్ చేసి పాశం ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్న ఎంపీ**

**టియుడబ్ల్యూజె (టీజేఎఫ్) విజ్ఞప్తితో జర్నలిస్ట్ పాశం కుటుంబానికి ఆర్థిక సాయం చేసిన ఎంపీ వద్దిరాజు..**

**(ఖమ్మంప్రతినిధి-విజయంన్యూస్)**

రెండు నెలల క్రితం రోడ్డు ప్రమాదంలో గాయపడిన వార్త విలేకరి పాశం వెంకటేశ్వర్లు ను రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర పరామర్శించారు. శనివారం ఉదయం ఖమ్మం బైపాస్ రోడ్ లోని ఆయన ఇంటికి వెళ్లిన ఎంపీ రవిచంద్ర, పాశం ఆరోగ్యం ఎలా ఉందని ఆరా తీశారు. సర్జరీ తర్వాత ఎలా ఉందని వాకబు చేశారు. టి యు డబ్ల్యూ జే జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ విజ్ఞప్తి మేరకు 30 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. యాక్సిడెంట్ అయిన రోజు నుంచి పాశం వెంకటేశ్వర్లు కుటుంబానికి ఆర్థికంగా, మానసికంగా అండగా నిలిచిన ఎంపీ వద్దిరాజు రవిచంద్ర రాబోయే రోజుల్లో కూడా అండగా ఉంటానని హామీ ఇచ్చారు. పూర్తిగా కోలుకునే వరకు విశ్రాంతి తీసుకోవాలని, హడావుడిగా వార్తా సేకరణకు వెళ్లవద్దని పాశం వెంకటేశ్వర్లు కు ఎంపీ రవిచంద్ర హితవు చెప్పారు. వెంకటేశ్వర్లకు జరిగిన సర్జరీ చేసిన శ్రీరక్ష హాస్పిటల్ వైద్యులు డా. జీవీ, డాక్టర్ తేజ్ కుమార్లకు ఎంపీ వద్దిరాజు ఫోన్ చేశారు. సర్జరీలో పాశం వెంకటేశ్వర్లకి



వేసిన స్టీల్ రాడ్స్ ను ఎప్పుడు తొలగిస్తారు, వాటి లైఫ్ స్పాన్ ఏంటి, తదుపరి చికిత్స తీసుకోవాల్సిన జాగ్రత్తలు ఏంటని ఆరా తీశారు. పాశం కుటుంబానికి తాను అండగా ఉంటానని చెప్పిన ఎంపీ వద్దిరాజు రవిచంద్ర ఆరోగ్య విషయంలో పూర్తి శ్రద్ధ తీసుకోవాలని డాక్టర్లను కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీ వద్దిరాజు రవిచంద్ర వెంట టీయూడబ్ల్యూజే (టీజేఎఫ్) జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ, ప్రధాన కార్యదర్శి చిర్రా రవి, ఐజేయు నేషనల్ కౌన్సిల్ సభ్యులు వెన్నబోయిన సాంబశివరావు, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్షులు రామకృష్ణ, టీజేఎఫ్ ఉపాధ్యక్షులు ప్రశాంత్ రెడ్డి పాల్గొన్నారు..

# రామానుజవరం సర్పంచ్ కోటారెడ్డిని ప్రశంసించిన నామ,సండ్ర

తల్లాడ మార్చి 04 (విజయం న్యూస్)

ఖమ్మం జిల్లా తల్లాడ మండలం రామనుజవరం గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు ఖమ్మం జిల్లా పార్లమెంటు సభ్యులు నామ నాగేశ్వరరావు, సత్తుపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య హాజరై పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనను ప్రారంభోత్సవాలను చేశారు. ఈ సందర్భంగా నామ,సండ్ర మాట్లాడుతూ రామానుజరంలో రాష్ట్రంలోనే అతిపెద్ద శివుని విగ్రహం,అలాగే త్వరలో ప్రారంభించబోతున్న బుద్ధుని విగ్రహం, మినీ ట్యాంక్ బండ్, పల్లె ప్రకృతి వనం, వైకుంఠధామం, వీధి వీధికి రహదారులు, మంచినీటి సౌకర్యం, పట్టణాన్ని తలపించే



వీధిలైట్లు మొదలగు పనులను ప్రభుత్వ నిధులతో పాటు సొంత నిధులను కూడా వెచ్చించి గ్రామాన్ని సస్యశ్యామలంగా ముందుకు తీసుకెళ్తున్నారని, నిరంతర ప్రజాస్వామికుడు శీలం కోటారెడ్డి అని వారు కొనియాడారు. అనంతరం రామనుజవరం సర్పంచ్ ఎంపీటీసీ దంపతులు శీలం కోటారెడ్డి- శివపార్వతిలు నామ,సండ్రలను సన్మానించి నూతన వస్త్రాలను బహుకరించారు అనంతరం మొక్కను నాటారు. ఈ కార్యక్రమంలో డిసిఎంఎస్ చైర్మన్ రాయల వెంకట శేషగిరిరావు, రైతుసమన్వయ సమితి జిల్లా అధ్యక్షులు నల్లమల వెంకటేశ్వరరావు, ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు, జడ్పిటీసి దిరిశాల ప్రమీల, రామానుజవరం సర్పంచ్ శీలం కోటారెడ్డి, వైస్ ఎంపీపీ శీలం శివపార్వతి, దుగ్గిదేవర వెంకట లాల్, ఐలూరి ప్రదీప్ రెడ్డి ఎంపీడీవో బి. రవీందర్ రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ యన్నం శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎంపిటిసి పిల్లి కృష్ణయ్య, వార్డు సభ్యులు జంగం జయరాజు, కోడూరు సత్యనారాయణ, గ్రామస్తులు కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

# పైసల తాపం.. చెరసాల పరం

(ములుగు/నూగురు వెంకటాపురం/మార్చ్ 4/విజయం న్యూస్):

పైసలను సులువైన మార్గంలో సంపాదించాలన్న నెపంతో చేసిన కుట్రలో చెరసాల పరం అయినట్లు పోలీసు విచారణలో నిందితులు నేరాన్ని అంగీకరించినట్లు శనివారం పోలీసులు వెల్లడించారు. వెంకటాపురం మండల పరిధిలోని



అంకన్నగూడెం గ్రామ శివారులలో జాతీయ రహదారి పక్కన ఇసుక లోడింగ్ కోసం వచ్చిన టిఎస్ 29 టి 9944 నంబర్ గల లారీ సోమవారం రాత్రి దహనమైంది. లారీ యజమానిని, డ్రైవర్, క్లినర్ లను పోలీసులు అదుపులోకి తీసుకుని విచారించగా ఇన్సూరెన్స్ కాసుల కోసం అఘాత్యానికి పాల్పడినట్లు అంగీకరించారు. 2019 లో లారీని కొనుగా కరోనా లక్డౌన్ చేత ఫైనాన్స్ కిస్తీలు సమస్యగా మారడంతో, మావోయిస్టు ప్రభావిత ప్రాంతంలో లారీని దగ్ధం చేస్తే నేరం వారి మీదకు రాదనుకున్నారు. కుట్రలో భాగంగానే ఇసుక లోడింగ్ కు వచ్చి అటవీ ప్రాంతంలో లారీ ఉంచి రాత్రి వేళలో నిప్పు అంటించినప్పటికి పోలీసు విచారణలో కుట్ర బహిర్గతమయినట్లు పోలీసులు వివరించారు. నిందితులపై కేసు నమోదు చేసి కోర్టులో హాజరు పరిచినట్లు సిఐ కాగితోజు శివప్రసాద్ ప్రకటనలో తెలిపారు.



## లక్ష్మీపురంలో పలు అభివృద్ధి పనుల్లో పాల్గొన్న ఎంపీ నామ ఎమ్మెల్యే సండ్ర

తల్లాడ మార్చి 04 విజయం న్యూస్:

తల్లాడ మండల పరిధిలోని లక్ష్మీపురం గ్రామంలో శనివారం ఖమ్మం పార్లమెంటు సభ్యులు నామా నాగేశ్వరరావు సత్తుపల్లి శాసనసభ్యులు వెంకట వీరయ్యతో కలిసి పలు అభివృద్ధి పనుల్లో పాల్గొన్నారు. నూతనంగా నిర్మించిన సీసీ రోడ్లు, వైకుంఠధామం, క్రీడా మైదానం, పల్లె ప్రకృతి వనాలను స్థానిక సర్పంచ్ ఓబుల సీతారామరెడ్డి తో కలిసి ప్రారంభించారు.



## కుర్నవల్లిలో పర్యటించిన ఎంపీ నామ,ఎమ్మెల్యే సండ్ర

తల్లాడ మార్చి 04 విజయం న్యూస్:

తల్లాడ మండల పరిధిలోని కుర్నవల్లి గ్రామంలో ఖమ్మం పార్లమెంటు సభ్యులు నామా నాగేశ్వరరావు, సత్తుపల్లి శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య శనివారం పర్యటించారు. కుర్నవల్లి గ్రామంలో నూతనంగా మంజూరైన పలు అభివృద్ధి కార్యక్రమాలకు కుర్ణవల్లి సర్పంచ్ ఐలూరి లక్ష్మీతో కలిసి శంకుస్థాపన చేశారు. అనంతరం గ్రామంలోని ఆలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజ కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

# యువత బలిదానాలతో తెలంగాణ సిద్ధించిందని మర్చిపోయారా...?

- కొత్త రాష్ట్రం ఏర్పడితే నిరుద్యోగులకు ఉద్యోగాలు వస్తాయన్న కలలు కల్లలయ్యాయి
- మాటల గారడితో యువతను తెలంగాణ ప్రభుత్వం మోసం చేస్తుంది
- సొల్లు మాటలకే పరిమితమైన సర్కారు
- రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో యువత మద్ధతు శీనన్నకు కావాలి
- నిరుద్యోగుల పక్షాన పోరాడుతున్న రైటాఛాయిస్ ఛైర్మన్ మెండెం కిరణ్ కు అభినందనలు
- ఖమ్మం మాజీ పార్లమెంటు సభ్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి

(సత్తుపల్లి-విజయం న్యూస్)

యువత బలిదానాలతో... మేధావుల ఆత్మహుతితో... అనేక మంది యోధనయోధులు శ్రమ, కృషితో తెలంగాణ రాష్ట్రం సిద్ధించిందనే విషయాన్ని తెలంగాణ ప్రభుత్వం మర్చిపోయింది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే యువతకు ఉద్యోగాలు వస్తాయని... నిరుద్యోగ భృతి అందుతాయని కన్న కలలు కల్లలుగానే మిగిలిపోయాయి... ఎన్నికలు వచ్చినప్పుడు నోటిఫికేషన్లు రావడం పరిపాటిగా మారిపోయింది. తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన దగ్గర నుంచి ఇప్పటి వరకు ఎన్ని పోస్టులకు నోటిఫికేషన్లు ఇచ్చారు... ఎంతమందికి అపాయింట్ మెంటు ఆర్డర్లు ఇచ్చారు అనే విషయాన్ని తెలంగాణ ప్రభుత్వం ఒకసారి ఆత్మపరిశీలన చేసుకోవాల్సిన పరిస్థితి ఎంతైనా ఉందని ఖమ్మం మాజీ పార్లమెంటు సభ్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి పేర్కొన్నారు. సత్తుపల్లి నియోజకవర్గంలోని ఎంఆర్ గార్డెన్స్ లో రైటాఛాయిస్ ఛైర్మన్ మెండెం కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో సెమినార్ నిర్వహించారు. ఈ సెమినార్కు ముఖ్యఅతిథిగా హాజరైన పొంగులేటి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ద్వారా నిరుద్యోగులకు ఒరిగిపోయిందేమి లేదన్నారు. తల్లిదండ్రులు, గురువులు, తోబుట్టువులు కన్న కలలు నెరవేర్చాలని నిరుద్యోగులు తాపత్రాయపడుతుంటే ఆ కలలను కల్లాలుగానే ఈ రాష్ట్ర ప్రభుత్వం ఉంచుతు ందని విమర్శించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడి నప్పుడు సుమారు 80వేల ఖాళీలు ఉండగా, ప్రస్తుతం ఆ సంఖ్య లక్షకు దాటిందని అయినా వాటి భర్తీకి రాష్ట్ర ప్రభుత్వం పూనుకోకపోవడం సిగ్గుచేటన్నారు.



రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో యువత మద్ధతు శీనన్నకు కావాలని కోరారు. యువత తలచుకుంటే ఏదైనా సాధ్యమనే విషయాన్ని రాబోయే ఎన్నికల ద్వారా మరోమారు నిరూపితం చేయాలని పిలుపు నిచ్చారు. అధికారం ఉన్నా... లేకున్నా అన్ని విధాల శీనన్న అండదండలు ఉంటాయని యువతకు హామీ ఇచ్చారు. నిరుద్యోగుల పక్షాన నిలబడుతూ వారి కోసం శాంతియుతంగా పోరాటం చేస్తున్న రైట్ ఛాయిస్ మెండెం కిరణ్ కుమార్ను ప్రత్యేకంగా అభినందనలు తెలియజేశారు. యువతలో ఉత్తేజం కలిగింపజేసేందుకు ఇలాంటి సెమినార్లను ఏర్పాటు చేయడం అభినందనీయమని కిరణ్ కుమార్ను కొని యాడారు. రాబోయే రోజుల్లో కిరణ్ సహకారంతో పొంగులేటి శీనన్న ఆధ్వర్యంలో ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని ప్రధాన ప్రాంతాల్లో జాబ్‌మేళాలను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. దీని ద్వారా అనేకమంది నిరుద్యోగ యువతకు ఉపాధి లభిస్తుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా పొంగులేటిని గజమాలతో ఘనంగా సత్కారించారు.

# ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్న "బీఆర్ఎస్" అధికార పార్టీ

**తిరుమలాయపాలెం, మార్చి4 (విజయం న్యూస్)**

తిరుమలాయపాలెం :తెలంగాణ రాష్ట్రంలో అధికారంలో ఉన్న కేసీఆర్ ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తూ రాచరిక పాలన సాగిస్తుందని వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ మండల అధ్యక్షుడు వాలూరి సత్యనారాయణ అన్నారు మండల కేంద్రంలో శనివారం పత్రిక విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మండల పరిధిలోని ఎర్రగడ్డ మేకల తండా పాతర్లపాడు చంద్రు తండా ఇస్లావతండ గ్రామాల్లో స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ఆర్ రాజశేఖర్రెడ్డి విగ్రహాలను ఆయా గ్రామాల ప్రజలు రాజశేఖర్ రెడ్డి అభిమానులు విగ్రహాలు ఏర్పాటు చేసుకోగా అధికార పార్టీకి చెందిన ఎమ్మెల్యే కందాల ఉపేందర్ రెడ్డి ఒత్తిడితో తిరుమలాయపాలెం మండలం లో ఉన్న గ్రామాల్లో అధికారులు విగ్రహాలను అనుమతులు లేవని తొలగించడం జరిగింది అర్ధరాత్రి సైతం అధికారులను పంపించి విగ్రహాలను తొలగించేందుకు చూశా రని 75 సంవత్సరాల స్వతంత్ర భారతంలో ఎంతోమంది ముఖ్యమంత్రులు రాష్ట్రాలను పరిపాలించారు కానీ తెలంగాణలో ఉన్న అధికార పార్టీ ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తూ అధికారులను సైతం ఇబ్బందులు




గురి చేస్తూ రాచరిక పాలన సాగిస్తుందని ఆయన అన్నారు. ప్రజాస్వామ్యంలో ఏ పార్టీ అయినా అధికారంలో ఉండవచ్చు కానీ ప్రజలకు సుపరిపాలన అందించి ప్రజల మనసు గెలుచుకోవాలి కానీ ఇలాంటి ప్రజావ్యతిరేక విధానాలు పడుతున్నారని అన్నారు. పాలేరులో వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో వైఎస్ షర్మిల గెలుస్తుందని ఓటమి భయంతోనే అధికార పార్టీ వారు ఈ విధంగా ప్రవర్తిస్తుందని ఆయన అన్నారు. పూర్తి అనుమతులు తీసుకొని మళ్లీ అదే గ్రామాలలో విగ్రహాలను ఏర్పాటు చేస్తామని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి కొత్త బాలాజీ మండల పార్టీ ఉపాధ్యక్షుడు ఆలేటి రాములు పార్టీ ప్రధాన కార్యదర్శి అనబత్తుల కృష్ణ, మండల యువజన విభాగం అధ్యక్షులు దూదిమెట్ల వెంకట్ మహిళా అధ్యక్షురాలు వద్దిరాజు లక్ష్మి,, కొంగర వీరాంజనేయులు, ,మద్రి రవీందర్ రెడ్డి, పోలే పొంగు నరసింహారావు, షేక్ బాబు, బోండా వీరభద్రం, గడ్డం పెద్ద కృష్ణ పాల్గొన్నారు.




# మండల పరిషత్ కార్యాలయం ఎదుట మైనారిటీల ధర్నా

## - యూనిట్ల మంజూరిపై అసంతృప్తి-ఆగ్రహం

**ఏన్కూర్, మార్చి 4 (విజయం న్యూస్)**

యూనిట్ల మంజూరిపై ముస్లిం మైనారిటీల అసంతృప్తి, ఆగ్రహం వ్యక్తం చేస్తూ శనివారం స్థానిక మండల పరిషత్ కార్యాలయం ఎదుట ధర్నా చేశారు. వివరాల్లోకి వెళితే మైనారిటీలకు సబ్సిడీపై రుణాలు ఇచ్చేందుకు గాను దరఖాస్తు చేసుకోవాలని మండల పరిషత్ అధికారులు కోరడంతో సుమారు 168 మంది లోన్స్ కోసం దరఖాస్తు పెట్టుకున్నారు. లక్ష రూపాయలకు సంబంధించి మండలానికి ఒకే ఒక్క యూనిట్ మంజూరి కాగా దానికోసం 72 మంది దరఖాస్తు పెట్టుకున్నారు. 2 లక్షల రూపాయల లోను కోసం 96 మంది దరఖాస్తు పెట్టుకున్నారు. ఈ రుణాల కోసం లబ్ధిదారులను ఎంపిక చేసేందుకు గాను శనివారం అధికారులు మండల పరిషత్ కార్యాలయంలో లాటరీ ద్వారా గాని, ఇంటర్వ్యూ ద్వారా గాని ఎంపిక చేసేందుకు సమాయత్తం అయ్యారు. దరఖాస్తు చేసుకున్న వారందరూ మండల పరిషత్ కార్యాలయానికి చేరుకున్నారు. లక్ష రూపాయలకు సంబంధించి ఒకే ఒక్క యూనిట్ మంజూర అయిందని, రెండు లక్షల రూపాయలకు సంబంధించి ఒకటి కూడా యూనిట్ మంజూరి కాలేదని అధికారులు తెలపడంతో మైనారిటీలు అసంతృప్తి, ఆగ్రహం వ్యక్తం చేస్తూ ఆందోళనలకు దిగారు. కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. మైనార్టీల పట్ల ప్రభుత్వం పక్షపాతం చూపిస్తున్నదని ఆగ్రహం వ్యక్తం చేస్తూ నినాదాలు చేశారు. ఒకే ఒక్క యూనిట్ మంజూరి చేయటం ఏమిటని ప్రశ్నించారు. ఎంపిక కార్యక్రమాన్ని బహిష్కరించారు. లోన్స్ సంఖ్య పెంచాలని వారు కోరారు. అర్హులైన ముస్లిం మైనారిటీలకు రుణాలు మంజూరు చేయాలని కోరారు. ఈ విషయమై ఎండిఓ అశోక్ ని అడగగా మరో మూడు, నాలుగు రోజుల్లో మళ్లీ పిలుస్తామని వచ్చిన వారికి లాటరీ గాని, ఇంటర్వ్యూ గాని నిర్వహించి లబ్ధిదారులను ఎంపిక చేయడం జరుగుతుందని తెలిపారు.



# మిషన్ భగీరథ నీటి సరఫరాలో తరచు అంతరాయాలు

## - ప్రజల ఇక్కట్లు

**ఏన్కూరు, మార్చి 4 (విజయం న్యూస్)**

మిషన్ భగీరథ నీటి సరఫరాలో తరచూ అంతరాయాలు కలుగుతుండడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. తాజాగా గత నాలుగు రోజుల క్రితం మండల పరిధిలోని టీ.ఎల్ పేట చెరువు కట్ట సమీపంలో మిషన్ భగీరథ మెయిన్ పైప్ లైన్ లీక్ ఏర్పడింది. అది కాస్త పెద్దది కావడంతో నీటి సరఫరాను నిలిపివేశారు. దీంతో 14 గ్రామాలకు గత నాలుగు రోజుల నుంచి నీటి సరఫరా నిలిచి పోవడంతో ప్రజలు త్రాగునీటి కోసం ఇబ్బం దులు పడ్డారు. మిషన్ భగీరథ సిబ్బంది దగ్గరుండి మరమ్మతులు చేయిస్తున్నప్పటికీ రెండుసార్లు ఫెయిల్ కావడంతో శనివారం మూడోసారి మళ్లీ పైప్ లైన్ లీకు దగ్గర మళ్లీ మరమ్మత్తులు పనులను ఎట్టకేలకు పూర్తి చేశారు. ఆదివారం నుంచి నీటి సరఫరా పునరుద్ధించడం జరుగుతుందని సిబ్బంది తెలిపారు. ఏది ఏమైనాప్పటికీ భగీరథ నీటి సరఫరా లో తరచు అంతరాయాలు కలిగి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. వేసవికాలం వచ్చినందున తాగునీటి సమస్య ఏర్పడకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# ప్రమాద రహిత ప్లాంట్‌గా బిటిపిఎస్

## - జాతీయ భద్రత వారోత్సవాల

## - ప్రారంభోత్సవంలో సిఈ బిచ్చన్న

**మణుగూరు మార్చి 4 (విజయం న్యూస్)**




ప్రమాద రహిత ప్లాంట్‌గా బిటిపిఎస్ తీర్చిదిద్దాలని భద్రత శాంతి ఉన్న ప్రాంతాలలో ఉత్పత్తి పదాలు అధికంగా ఉంటాయని సీఈ బిచ్చన్న అన్నారు .శనివారం భద్రాద్రి పవర్ ప్లాంట్ (బిటిపిఎస్)లో జాతీయ భద్రత వారోత్సవాలు నిర్వహించారు. వారోత్సవాల భాగంగా అడ్మినిస్ట్రేటివ్ హాల్లో జరిగిన సమావేశంలో సి ఈ బిచ్చన్న మాట్లాడుతూ భద్రతా దినోత్సవాన్ని ఇంత ఘనంగా నిర్వహించి కార్మికులకు భద్రతపై అవగాహన కల్పిస్థున్న సేఫ్టీ విభాగం వారిని అభినందిస్థూ కర్మాగారంలో ఇకముందు ఎలాంటి ప్రమాదాలు జరగకుండా చూడాలని పలు సూచనలు చేయటం జరిగినది. అలాగే కర్మాగార మరియు కార్మిక భద్రత పై నిర్వహించిన స్లోగన్లు, వ్యాసరచన పోటీలు నిర్వహిస్తామన్నారు .నేటి నుండి మార్చి 10 వరకు జాతీయ భద్రత వారోత్సవాలు సందర్భంగా పలు బహుముఖ పోటీలు నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో స్టేజి వన్ ఎస్ ఈ టి శ్రీనివాసరావు స్టేజి 2 ఎస్ ఈ డబ్ల్యూ రమేష్ బాబు, అడ్మినిస్ట్రేటివ్ ఎస్ ఈ బి పార్వతి సిహెచ్ పి ఎస్ ఈ బి.సత్యనారాయణ ఎస్ ఈ సివిల్ రామ్మోహన్ రావు రాంప్రసాద్ శ్రీనివాసరావు బాబురావు అజిత్ ఫర్మర్ జి ఆనంద్ ప్రసాద్ ఇంజనీర్లు, కార్మికులు, ఆర్టీసన్లు మరియు ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# ఉన్నం వెంకట నరసమ్మ"కు నివాళులర్పించిన సిపిఎం బృందం

**తిరుమలాయపాలెం, మార్చి 4 (విజయం న్యూస్)**



తిరుమలాయపాలెం మండల పరిధిలోని దమ్మాయిగూడం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు ఉన్నం రాజశేఖర్ నాయనమ్మ, ఉన్నం వెంకట నర్సమ్మ ఇటీవల కాలంలో అనారోగ్యంతో మృతి చెందారు ఇట్టి విషయం తెలుసుకున్న సిపిఎం మండల కార్యదర్శి కొమ్ము శ్రీను మండల కమిటీ సభ్యులు పద్మనాభల సుధాకర్ దొండేటి నిర్మల్ రావు దమ్మాయిగూడెం గ్రామానికి వెళ్లి ఉన్నం రాజశేఖర్ కుటుంబాన్ని పరామర్శించి ఉన్న వెంకట నరసమ్మ చిత్రపటానికి నివాళులర్పించారు.




# ర్యాగింగ్‌కు పాల్పడే వారిపై కఠిన చర్యలు

**ఏన్కూరు మార్చి 4 (విజయం న్యూస్)**

ర్యాగింగ్‌కు పాల్పడే వారిపై కఠిన చర్యలు తప్పవని ఎస్సై బి సాయికుమార్ హెచ్చరించారు. శనివారం గురుకుల బాలుర విద్యాలయం, కస్తూరిబా గాంధీ విద్యాలయాల్లో ర్యాగింగ్ నిర్మూలనపై అవగాహన సదస్సు జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ చిన్న చిన్న తప్పుల వల్ల జరిగే దుష్పరిణామాల వల్ల జీవితాలను పాడు చేసుకోవద్దని సూచించారు. మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని సూచించారు. ఉపాధ్యాయులు సూచించిన సన్మార్గంలో ప్రయాణించి ఉత్తమ పౌరులుగా ఎదగాలని ఆకాంక్షించారు. చిన్ననాటి నుండే లక్ష్యసాధన కోసం నిరంతరం శ్రమించాలని కోరారు. ఈ సమావేశంలో ప్రిన్సిపాల్ తూ డి శ్రీనివాస్ రెడ్డి, ఏటీపీ స్వప్న, కస్తూరిబా గాంధీ విద్యాలయ ప్రత్యేక అధికారి ఉషారాణి ,పోలీస్ సిబ్బంది వెంకట్, రవి తదితరులు పాల్గొన్నారు.



## ఆర్థిక సాయం అందజేసిన కందాల విజయమ్మ

**తిరుమలాయపాలెం, మార్చి 4 (విజయం న్యూస్)**

మండల పరిధిలోని చంద్రు తండా గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ జర్పుల అమర్ సింగ్ అనారోగ్యంతో మృతి చెందడంతో వార్త తెలుసుకున్న పాలేరు ఎమ్మెల్యే కందాల ఉపేందర్ రెడ్డి సతీమణి కందాల విజయమ్మ అమర్ సింగ్ పార్థివదేహానికి పూలమాలలువేసి, ఘనంగా నివాళులర్పించి 10,000/- రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు భాష బోయిన వీరన్న, చందు తండ సర్పంచ్ బోడ మంచి నాయక్, బోడ రంగా తదితరులు పాల్గొన్నారు

## బుర్రి వెంకన్న ఇంటిని పరామర్శించిన డిసిసిబి చైర్మన్..

**(కూసుమంచి-విజయంన్యూస్)**



కూసుమంచి మండలం నాయకన్ గూడెంలో ఇటీవలే గ్యాస్ సిలిండర్ పేలి ఇల్లు దగ్ధమై సర్వం కోల్పోయిన బుర్రి వెంకన్న ఇంటిని డిసిసిబి చైర్మన్ కూరాకుల నాగభూషణం యాదవ్ పరామర్శించారు. శనివారం ఆయన నాయకన్ గూడెంలో పర్యటించి బాధిత కుటుంబ సభ్యులతో మాట్లాడి ధైర్యం చెప్పి కొంత ఆర్థిక సహాయం చేశారు. ప్రభుత్వ నుండి రావాల్సిన సంక్షేమ పథకాలను అందించేందుకు కృషి చేస్తామని హామినిచ్చారు. యాదవ సంఘం తరఫున కూడా కొంత ఆర్థిక సాయం అందించారు.
కార్యక్రమంలో యాదవ సంఘం జిల్లా అధ్యక్షులు బారి మల్సూర్ యాదవ్, కార్యదర్శి మేకల నాగేశ్వరావు యాదవ్, వర్కింగ్ ప్రెసిడెంట్ మూడుముంతల గంగరాజు యాదవ్, మండల అధ్యక్షులు ఎర్రబోయిన వీరభద్రం యాదవ్, కార్యదర్శి గడ్డం గంగయ్య యాదవ్, గౌరవాధ్యక్షులు దాసరి వెంకన్న యాదవ్, మండల కోశాధికారి శీలం లచ్చయ్య యాదవ్, నాయకులు రాసాల శ్రీశైలం యాదవ్, రాసాల గురవయ్య, ఎల్లావుల కృష్ణ, బాలిన శ్రీశైలం, శీలం రవి, గడ్డం మురళి, కాంచాని గురవయ్య, శీలం వీరేష్ ,దాసరి రామయ్య ,కోడి లింగయ్య, పోలెబోయిన ఎలమంచి, మండల యూత్ అధ్యక్షులు బారి సురేష్ యాదవ్, పాలిన వీరబాబు, రాధాకృష్ణ ,గడ్డం వెంకటరమణ పల్లె వెంకన్న కాంచాని వెంకన్న, బింగి ఉప్పయ్య,కాంచానిసైదులు,దీపు,చిన్న వెంకన్న,గడ్డం వీరబాబు తదితరులు పాల్గొన్నారు..

# పాఠ్యాంశాలుగా మధ్యయుగం చరిత్ర ఆలోచించగలిగే బోధన అవసరం

### విద్యార్థుల మధ్య విభజన తేనున్న నూతన విద్యా విధానం ఏఐఎస్ఎఫ్ సెమినార్లో ప్రొ. ఖాసీం

### ఏఐఎస్ఎఫ్ పతాకాన్ని ఆవిష్కరించిన భాగం

**(ఖమ్మం ప్రతినిధి-విజయ ంన్యూస్)**

నూతన జాతీయ విద్యా విధానంలో మధ్యయుగం చరిత్రను పాఠ్యాంశాలుగా తీసుకు రానున్నారని దీనితో వర్ణ వ్యవస్థకు జవసత్వాలు అందించి లబ్ది పొందాలని పాలకులు భావిస్తున్నారని ప్రోపెసర్ ఖాసీం తెలిపారు. వర్ణ వ్యవస్థ-మనుధర్మాన్ని తిరిగి విద్యార్థుల మెదళ్లలోకి చొప్పించే ప్రయత్నం జరుగుతుందని ఆయన ఆరోపించారు. అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఏఐఎస్ఎఫ్) ఆధ్వర్యంలో శనివారం జాతీయ నూతన విద్యా విధానం - విద్యా వ్యవస్థపై ప్రభావం అనే అంశంపై సెమినార్ నిర్వహించారు. సెమినార్ ప్రారంభానికి ముందు ఏఐఎస్ఎఫ్ పతాకాన్ని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర మాజీ నాయకులు బాగం హేమంతరావు ఆవిష్కరించారు. స్థానిక ఐఎంఏ హాల్లో జరిగిన సెమినార్కు ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు కసిరెడ్డి మణికంఠ రెడ్డి అధ్యక్షత వహించగా ప్రోఫెసర్ ఖాసీం మాట్లాడుతూ సమాజాన్ని చైతన్యపరిచేది , నడిపించ గలిగేది, మార్పు తెచ్చేది విద్యార్థులే కాబట్టి ప్రతి పాలకుడు తమకు అనుకూలమైన విద్యా విధానాన్ని రూపొందించుకోవాలని భావిస్తారన్నారు. బ్రిటిష్ పాలన కాలంలో లార్డ్ మెకాలే దగ్గర నుంచి నేటి మోడీ వరకు అందరిది అదే ఆలోచన అని ఖాసీం తెలిపారు. 1947లో దేశానికి స్వాతంత్ర్యం రాక ముందే స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొన్న అతివాదులు, మితవాదులు సైతం 1906లో భారత దేశంలో విద్యావిధానంపై చర్చించారని ఆయన తెలిపారు. 1947లో విద్యా విధానాన్ని సమీక్షించిన ఫలితం లేదని 1964లో రజని కోటారి కమిషన్ ను ఏర్పాటు చేశారని ఖాసీం తెలిపారు. 1966లో రజని కోటారి కమిషన్ నివేదికను అందజేయగా 1968లో తొలి జాతీయ విద్యా విధానం అమలులోకి వచ్చిందన్నారు. పాఠ్యాంశాలలో 70 శాతం వ్యవసాయం గురించి ఆ తర్వాత -పారిశ్రామిక, శాస్త్రీయ అవగాహనపై పాఠ్యాంశాలు రూపొందించాలని కోటారి కమిషన్ సూచించిన అది 10 శాతం కూడా అమలు కాలేదన్నారు. 1985లో రాజీవ్ గాంధీ పాలన కాలంలో న్యూ ఎడ్యుకేషన్ పాలసీని తీసుకు వచ్చారని అప్పుడే సెంట్రల్స్ స్కూల్స్ నవోదయ , గురుకుల పాఠశాలలు వచ్చాయని అదే సమయంలో అందరి డబ్బుతో కొందరికి వసతులు కల్పించే ప్రక్రియ మొదలైందన్నారు. విద్యా బోధనలో దొంతరలు తీసుకు వచ్చారని ఖాసీం ఆరోపించారు. ఆధిపత్య ధోరణి పెరిగి విదేశీ కొలువులకు ఎగబాడడం జరిగిందని వైట్ కాలర్ ఎడ్యుకేషన్ పెరిగిందన్నారు. సామాన్య సంక్షేమ హాస్టళ్లలో అప్పట్లో ఒక విద్యార్థికి నాలుగు రూపాయలు ఖర్చు చేస్తే నవోదయ పాఠశాలలో రూ. 12 లను ప్రభుత్వం ఖర్చు చేసిందని ఈ బేధభావం విద్యలో మధ్యస్తంగా ఆ తర్వాత స్థానంలో ఉన్న విద్యార్థులపై తీవ్ర ప్రభావాన్ని చూపిందని ఆయన తెలిపారు. రాజీవ్ కాలంలోనే ప్రైవేటు విద్యా సంస్థలు విపరీతంగా పుట్టుకు వచ్చి విద్యా బోధన ప్రైవేటు వ్యక్తుల చేతుల్లోకి వెళ్లిందని ఖాసీం ఆరోపించారు. 2014లో నేషనల్ ఎడ్యుకేషన్ పాలసీని తీసుకు రావాలని భావించిన 2019లో కస్తూరి రంగరాజన్ అధ్యక్షునిగా నూతన కమిటీని ఏర్పాటు చేశారన్నారు. ఆ కమిటీ 2020లో నివేదిక అందజేయగా 2021 సంవత్సరం నుంచి నూతన జాతీయ విద్యార్థి విధానం చట్టంగా రూపొందిందన్నారు. ఈ కమిటీలో ఆర్ఎస్ఎస్ అనుకూల వాదులు, ప్రైవేటు విద్యా సంస్థల అధిపతులు, విదేశీ యూనివర్సిటీ ప్రొఫెసర్లు ఉండడంతో ఇది సామాన్యునికి వ్యతిరేకంగా రూపొందించబడిన్నారు. ప్రస్తుతం దేశంలో ఉన్న 800 యూనివర్సిటీలు , 40వేల కళాశాలల స్థాయిని 100 యూనవర్సిటీలు, 15000 కళాశాలలకు కుదించాలని కమిటీ సిఫారసు చేసిందన్నారు. యూజిసిని పూర్తిగా రద్దు చేసిందని




ఆయన తెలిపారు. నాక్ గుర్తింపు ఉన్న యూనివర్సిటీల నుంచే భవిష్యత్తులో ఉద్యోగాలకు ఎంపికలు జరుగుతాయని అవి ఎక్కువ భాగం ప్రైవేటు యూనివర్సిటీలకే వచ్చే అవకాశం ఉన్నందున ప్రభుత్వ విద్య మరింత నిర్వీర్యం కానుందన్నారు. సమాజానికి ఉపయోగపడే విద్యా బోధన జరగకుండా పురాతన ఆశాస్త్రీయ పద్ధతులను తిరిగి విద్యా విధానంలోకి తీసుకు వచ్చే ప్రయత్నం జరుగుతుందన్నారు. దీనిని చైతన్యవంతమైన విద్యార్థులు వ్యతిరేకించాలన్నారు. నాణ్యమైన విద్య కోసం బహుముఖ పోరాటాలు జరగాలని అందుకు ఏఐఎస్ఎఫ్ నేతృత్వం వహించాలని ఆయన ఆకాంక్షించారు. ఈ సెమినార్లో ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ఇంచార్జి తక్కెళ్లపల్లి శ్రీనివాసరావు , సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్, జిల్లా కార్యవర్గ సభ్యులు జమ్ముల జితేందర్ రెడ్డి, యర్రా బాబు, శింగు నర్సింహారావు, సిహెచ్ సీతామహాలక్ష్మి , తాటి వెంకటేశ్వరరావు, పోటు కళావతి, ఎఐఎస్ఎఫ్ నాయకులు రావి శివరామకృష్ణ, పుట్టా లక్ష్మణ్, ఏఐవైఎఫ్ రాష్ట్ర మాజీ అధ్యక్షులు సిద్ధినేని కర్ణకుమార్, ఏఐఎస్ఎఫ్ నాయకులు తోట రామాంజనేయులు, మడుపల్లి లక్ష్మణ్, రాష్ట్ర సహాయ కార్యదర్శి ఇటీకాల రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# చలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయండి..

### తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు

### వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఎర్ర శ్రీనివాసరావులు పిలుపు...

**(కూసుమంచి-విజయంన్యూస్)**

కేంద్ర బిజెపి ప్రభుత్వం, కార్మిక కర్షక, ప్రజా వ్యతిరేక విధానాన్ని నిరసిస్తూ ఏప్రిల్ 5న జరగబోయే చలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఎర్ర శ్రీనివాసరావులు పిలుపునిచ్చారు. శనివారం మండల కేంద్రంలోని సిపిఎం పార్టీ కార్యాలయంలో తెలంగాణ రైతు సంఘం, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం, సిఐటియు, మూడు ప్రజా సంఘాల ఆధ్వర్యంలో సన్నాహక సదస్సు రైతు సంఘం మండల అధ్యక్షుడు తోటకూరి రాజశేఖర్ అధ్యక్షతన జరిగింది. ఈ సదస్సులో రైతు సంఘం జిల్లా కార్యదర్శి, బొంతు రాంబాబు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు ఎర్ర శ్రీనివాస్ పాల్గొని మాట్లాడుతూ.. కేంద్ర బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక కర్షక వ్యతిరేక విధానాన్ని నిరసిస్తూ ఏప్రిల్ 5 చలో ఢిల్లీ లో జరిగే నిరసన కార్యక్రమానికి లక్షలాదిక కదిలి రావాలని పిలుపునిచ్చారు.కేంద్ర బిజెపి




ప్రభుత్వం రైతుల ఎరువుల సబ్సిడీని 50 వేల కోట్లు తగ్గించటం ఉపాధి హామీ పథకానికి బడ్జెట్లో 30 వేల కోట్లు తగ్గించటం, అనేక పోరాటాలు త్యాగాలతో సాధించుకున్న కార్మిక హక్కులను నరేంద్ర మోడీ రద్దు చేయటం, వాటి స్థానంలో కార్పొరేట్ శక్తులకు లాభాలు తెచ్చిపెట్టి కార్మికుల శ్రమను దోచుకునే విధంగా హక్కులు లేనివిధంగా నాలుగు కార్మికు కోడ్ లను తీసుకురావడంతో నరేంద్ర మోడీ కార్మిక కర్షక వ్యతిరేకని నిరూపించుకున్నాడని అన్నారు. అటువంటి నరేంద్ర మోడీ గద్దె దిగాలని ఉపాధి హామీ నిధులను పెంచాలని రైతు ల ఎరువుల సబ్సిడీ కోతను ఎత్తివేయాలని, కార్మికుల నష్టపరిచే కార్మిక కోడ్ ఎత్తివేయాలని, డిమాండ్ చేశారు. ఈ డిమాండ్ల సాధనకు ఏప్రిల్ 5న జరిగేటువంటి కార్మిక కర్షక ర్యాలీలో అందరూ పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. బిజెపి ప్రభుత్వం తీసుకున్న కార్పొరేట్ అనుకూల సంస్కరణలు ప్రజలకు ఏ విధంగా నష్టమో గ్రామ గ్రామాన ప్రజలకు సభలు, ప్రదర్శనల ద్వారా తెలియజేయాలని కోరారు . అనంతరం ఏప్రిల్ 5న ఢిల్లీలో జరిగే నిరసన ర్యాలీని జయప్రదం చేయాలని కోరుతూ..మండల కేంద్రంలో ప్రదర్శన నిర్వహించారు .ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా నాయకులు మల్లెల సన్మతరావు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు శీల గురుమూర్తి, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి గన్యానాయక్, సిఐటియు మండల అధ్యక్షుడు పడిశాల శేషయ్య, రైతు సంఘ నాయకులు పందిరి వీరారెడ్డి, పుసులూరు ఉపేందర్, డివైఎఫ్ఐ మండల అధ్యక్షుడు నిమ్మల వీరేందర్, వ్యవసాయ కార్మిక సంఘం మండల నాయకులు కర్ణబాబు, చాప్ల నాయక్, హరిలాల్, తదితరులు పాల్గొన్నారు.

# పాలేరు అభ్యర్థి ఎవరు..?

(కూసుమంచి-విజయం న్యూస్)

రాష్ట్రవ్యాప్తంగా సంచలనంగా మారిన ఏకైక పేరు.. 'పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి'.. ఆయన పేరు రాష్ట్ర వ్యాప్తంగా మారుమోగుతోంది..బీజేపీ పార్టీ అగ్రనాయకత్వం కూడా పొంగులేటి జపం చేస్తుంటే.. బీఆర్ఎస్ పార్టీ ఆయనపై బాణం ఎక్కుపెట్టి కుర్చుంది.. ఒక వైపు బీఆర్ఎస్, బీజేపీ పార్టీల పోరు కొనసాగుతుంటే, ఉమ్మడి ఖమ్మం జిల్లాలో మాత్రం బీఆర్ఎస్ వర్సెస్ పొంగులేటిగా మారిపోయింది.. ఆ పార్టీ నుంచి బయటకు వచ్చి స్వంత కుంపటిని పెట్టుకున్న పొంగులేటి ఆయా నియోజకవర్గాల్లో ఆత్మీయ సమావేశాలను ఏర్పాటు చేసి తమ బలాన్ని నిరూపించుకుంటూ, ప్రతాపాన్ని చూపిస్తున్న పరిస్థితి కనిపిస్తోంది.. అవకాశం దొరికనప్పుడల్లా సీఎం కేసీఆర్ పై మండిపడుతున్న పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఏ పార్టీలోకి వెల్తారనేది ఇప్పటి వరకు స్పష్టత రాలేదు.. అయితే ఆత్మీయ సమ్మెళనం కార్యక్రమంలో జనంలోకి వెళ్తున్న పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఇప్పటికే ఉమ్మడి జిల్లాలో ఇల్లెందు, పినపాక, మధిర, వైరా నియోజకవర్గాల్లో ఆత్మీయ సమ్మెళన కార్యక్రమాలను నిర్వహించి కార్యకర్తలకు భరోసా కల్పిస్తున్నారు.నేను మీ వెంట ఉంటాను, మీకు అండగా ఉంటానంటూ కార్యకర్తలకు, నాయకులకు భరోసానిస్తున్నారు. మీ శీనన్న కన్నీటిని కూడా చూసి తట్టుకోలేడని, ఎవరు మిమ్మల్ని ఏం చేయలేరని, రాబోయే రోజుల్లో మనమేంటో చూపిస్తామని సభల్లో ప్రకటిస్తుంటే ఆయన వర్గీయులకు మరింత జోష్ నింపినట్లైతుంది. దీంతో పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిపై ప్రజల్లో ఆసక్తి పెరిగింది. అంతే కాదు ప్రజలు పొంగులేటి వైపు చూస్తున్నారు.. పార్టీ ఎదైనా కానీ పొంగులేటితో ఉంటే మనకు ధైర్యం ఉంటుందనే విధంగా పొంగులేటి ప్రజలను తన వైపు తిప్పుకుంటున్నారు. అందుకే బీఆర్ఎస్ పార్టీ ప్రధాన నాయకత్వం మొత్తం పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వైపు వెళ్తున్నారు. ఇప్పటికే అనేక మంది నాయకులు బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసిన పరిస్థితి కనిపిస్తోంది.

## అనువాయితీ కొనసాగిస్తారా..?

పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఏ పార్టీలోకి వెళ్లలేదు.. కనీసం పార్టీని స్థాపించలేదు.. అయినప్పటికి తన వర్గీయులను రాబోయే ఎన్నికలకు అభ్యర్థులను ప్రకటిస్తున్నారు. జనవరి 1 నుంచి ఇప్పటి వరకు ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఇల్లెందు, పినపాక, ఆశ్వరరావుపేట, వైరా, మధిర నియోజకవర్గాల్లో ఆత్మీయ సమ్మెళనం కార్యక్రమాలను నిర్వహించిన పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అక్కడ అభ్యర్థులను అదే రోజున ప్రకటించారు. ఇల్లెందు నుంచి ప్రస్తుత జడ్పీచైర్మన్ కోరం కనకయ్య, పినపాక నుంచి మాజీ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, అశ్వరరావుపేట నుంచి అధినారాయణ, వైరా నుంచి విజయబాయి పేర్లను ప్రకటించిన పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అదే అనువాయితీని కొనసాగిస్తారా..? ఆపేస్తారా..? అనేది అర్థం కావడం లేదు. ఈనెల 5న పాలేరు నియోజకవర్గంలోని తిరుమలాయపాలెం మండలంలో శ్రీనన్న ఆత్మీయ సమ్మెళనం కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమ్మెళనం కార్యక్రమంలో అభ్యర్థిని ప్రకటించే అవకాశం ఉందా..? ఐదు నియోజకవర్గాలో కొనసాగిన అనువాయితీని పాలేరు నియోజకవర్గంలో కొనసాగిస్తారా..?

## అతడా..? ఆమెనా..?

పాలేరు నియోజకవర్గంలో పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వర్గీయులుగా ఇద్దరు అగ్ర నాయకులు పనిచేస్తున్నారు. ఇప్పటి వరకు తుమ్మల నాగేశ్వరరావు వర్గీయులుగా పనిచేసిన రామసహాయం నరేష్ రెడ్డి, నామా నాగేశ్వరరావు వర్గీయురాలుగా పనిచేసిన మద్దినేని స్వర్ణకుమారి ఇద్దరు కూడా పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వర్గీయులుగా మారిపోయారు. గతేడాది నుంచి వీరు పొంగులేటి గూటిలో చేరి వారి పక్కన పలు కార్యక్రమాల్లో పాల్గొంటున్నారు. అయితే పాలేరు నియోజకవర్గానికి వీరి ఇద్దరి పేర్లను పరిశీలిస్తున్న పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆత్మీయ సమ్మెళనం రోజున అభ్యర్థిని ప్రకటించాల్సి వస్తే ఎవర్ని ప్రకటిస్తారనే ఉత్కంఠ నెలకొంది. కార్యకర్తలు, నాయకులు కూడా ఉత్కంఠగా చూస్తున్నారు. అయితే ఇందులో కొంత సమస్య వచ్చి పడే అవకాశం లేకపోలేదు. అదేంటంటే..?

## షర్మిళకు మద్దతిస్తారా..?

పాలేరు నియోజకవర్గంలో బలమైన నాయకత్వం ఉన్న పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తన వర్గీయులను అభ్యర్థులుగా ప్రకటించే అవకాశం లేదనే చెప్పాలి. పాలేరు నియోజకవర్గం నుంచి వైఎస్ షర్మిళ వైఎస్ఆర్ టీపీ పార్టీ నుంచి పోటీ చేస్తానని బహిరంగంగానే ప్రకటించారు. అందుకు కావాల్సిన ఏర్పాట్లు చేసుకుంటున్నారు. ఈ క్రమంలో వైఎస్ జగన్ కుటుంబంకు అత్యంత సన్నిహితుడుగా ఉన్న పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆమెకు వ్యతిరేకంగా అభ్యర్థిని పెట్టే పరిస్థితి లేకపోవచ్చని పలువురు రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. ప్రధానం షర్మిళతో పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పొత్తులకు వెళ్లడం ఒక ఎత్తు అయితే, షర్మిళకు తెరవెనక లేదంటే తెరముందు మద్దతు తెలపడం జరిగే అవకాశం ఉంది. తెరవెనక ఉండాల్సి వస్తే కచ్చితంగా తమ వర్గం నుంచి డమ్మి అభ్యర్థిని నిలిపే అవకాశం రావోచ్చు. లేదంటే బహిరంగంగానే అభ్యర్థిని ప్రకటించే అవకాశం ఉండోచ్చు. అయితే నిజమైన పోటీ చేయాల్సి వస్తే రామసహాయం నరేష్ రెడ్డిని పోటీలో ఉంచాలనే ఆలోచనలో పొంగులేటి ఉన్నట్లు తెలుస్తోంది. ఒక వేళ మహిళకు కేటాయించాల్సి వస్తే స్వర్ణకుమారికి ఇవ్వాల్సి ఉంటుంది.. ఇంత కన్ఫ్యూజన్ లో పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అభ్యర్థిని ప్రకటించే అవకాశాలు లేకపోలేదు.. ఒక వేళ అభ్యర్థిని ప్రకటిస్తే కొత్త పార్టీ వైపు అడుగులు వేస్తున్నట్లుగానే భావించాల్సి వస్తోంది.



# పాలించడం మనకు చేతకాదా..?

(కూసుమంచి-విజయం న్యూస్)

ప్రజలందరు మనవాళ్లైతే.. పాలించేవాళ్లు పరాయివాళ్లు కావాలా..? పరిపాలన చేయడం మనకు చేతగాద అంటూ పాలేరు ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. కూసుమంచి మండలంలోని చేగొమ్మ గ్రామంలో ఏర్పాటు చేసిన ముక్యకార్యకర్తల సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన కందాళ ఉపేందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రాంతీయేతర నాయకులపై మరోసారి సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇక్కడ కూర్చున్న వాళ్లంతా ఈ ప్రాంత బిడ్డలైనప్పుడు, నాయకులు పరాయి వాళ్ళు కావాలా.. మనకు చేత కాదా పాలించడమని ప్రజలకు సూచించారు. మట్టికైనా ఇంటోడు కావాలి అని సామెత ఉందని, ఈ సామెతను బేరేజుగా వేసుకుని ఈ ప్రాంత వాసిగా నన్ను ఆశీర్వదించాలని కోరారు. ఈ ఊరికి ఈ ప్రాంతానికి సంబంధం లేని వాళ్లు వస్తున్నారని, వాళ్లతో జాగ్రత్తగా ఉండాల్సిన అవసరం ఎంతైన ఉందని పిలుపునిచ్చారు. నాలుగు రోజులు వస్తారు, వెళ్తారు..నేను మాత్రం కచ్చితంగా ఇక్కడ ఉండేవాడ్నేనని, నాకు మాట్లాడటం చేతగాదు.. మాయమాటలు చేప్పే రకం కాదని, పనిచేయడం, నాకు చేతనైనంత సహాయం చేయడమే నాకు తెలుసుని అన్నారు. నా అభిమతం..నా ఆశయం.. ఈ ప్రాంత వాసిగా ప్రజలకు కొంతైనా చెయ్యాలనేదే నా తపన అని అన్నారు. ఎంజాయ్ చేయాలి అనుకుంటే నాకు చాలా అర్థిక శక్తి ఉందని, కానీ నా ప్రాంత బిడ్డలకు, ప్రజలకు ఏదో ఒక రకమైన సేవ చేయాలనేదే నా అభిమతం అని చెప్పారు. అందుకే నేను నా సతీమణి ప్రతి గ్రామం వెళ్తున్నామని, ప్రతి ఇంటికి వెళ్తున్నామని, ప్రతి వారిని కలుస్తున్నామని, ప్రతి ఒక్క కుటుంబానికి అసరగా ఉంటున్నామని అన్నారు. నాకు కుల మతాలు, ఉన్నవారు, లేనివారనే బేదాలు లేవని, ప్రజలందరు నాకు సమానమే, సమానంగానే చూస్తానని అన్నారు. చిన్నాపెద్ద తారతమ్యం లేకుండా అందరు నా క్యాంఫ్ కార్యాలయంకు వచ్చి సమస్యలను చెప్పుకోవచ్చాను. నేను గెలిచిన ఈ నాలుగేళ్లలో పార్టీలకు అతీతంగా, మతాలకు అతీతంగా పనులు చేశానని గుర్తు చేశారు. ప్రజలందరు నన్ను మరోసారి ఆశీర్వదిస్తే కచ్చితంగా మరింతగా పాలేరును అభివద్ధి చేసి చూపిస్తానని హామినిచ్చారు. అనంతరం చేగొమ్మ గ్రామంలో పలు నిర్మాణ పనులను, డొంకలను పరిశీలించారు. పేద ప్రజలను కలిశారు. వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వారి సమస్యలను పరిష్కరిస్తానని హామినిచ్చారు.

# సర్కార్ బడుల అభివృద్ధే మా లక్ష్యం

(మొదటిపేజీ తరువాయి..)

శనివారం మన బస్తి - మన బడి కార్యక్రమంలో భాగంగా ఖమ్మం నగరం 53వ డివిజన్ ఎన్ఎస్ సి కాలనీలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో రూ. 57.38 లక్షలతో చేపట్టిన అభివృద్ధి పనులను మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాష్ట్రంలోని 26,065 ప్రభుత్వ, స్థానిక సంస్థల పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు నాణ్యమైన విద్య, నమోదు, హాజరుతో పాటు వారు తమ పాఠశాల విద్యను ఎలాంటి ఆటంకాలు లేకుండా కొనసాగించేందుకు వసతులు కల్పిస్తున్నామని పేర్కొన్నారు. ప్రతి పేదవారు ఉన్నత విద్యను ఉచితంగా అభ్యసించి జీవితంలో ఉన్నతంగా ఎదగాలని ప్రభుత్వం సంకల్పించిందని మంత్రి పేర్కొన్నారు. ఖమ్మం నగరంలో ఇంకా 16 ప్రభుత్వ పాఠశాలలో పనులు కొనసాగుతున్నాయని అతి త్వరలో వాటిని పూర్తి చేసి వినియోగంలోకి తెస్తామని ఆయన తెలిపారు. ఇప్పటికే నిర్దేశించిన పాఠశాలలు పూర్తి అయ్యాయని, అందులో విద్యార్థులు అద్భుతంగా విద్యను అందుకుంటున్నారని, తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలకు పంపిస్తున్నారని, ఇంగ్లీష్ విద్యను అందించడంతో తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేస్తున్నారని అన్నారు. ఇటీవలి కాలంలో ప్రభుత్వ పాఠశాలలో అడ్మిషన్ కొరకు తనకు విజ్ఞప్తులు పెరుగుతున్నాయని, ఆయా తల్లిదండ్రులు తమ పిల్లలకు పాఠశాలలో అడ్మిషన్ కోసం అడిగినపుడు మనసుకు చాలా సంతోషంగా అనిపిస్తుందని ఆయన అన్నారు. దశల వారీగా డిజిటల్ విద్యా విధానాన్ని ప్రవేశపెట్టి, విద్యార్థుల అభ్యసన సామర్థ్యాన్ని పెంచాలని ప్రభుత్వం భావిస్తోందని, దీనికోసమే మన ఊరు-మన బడి/మన బస్తి-మన బడి పథకాన్ని తీసుకొచ్చి అమలు చేస్తోందన్నారు. దశల వారీగా అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో ఆధునీకరణ, స్కూళ్లలో 12 రకాల మౌళిక సదుపాయల కల్పనకు పటిష్ట చర్యలు చేపట్టామని, గ్రామీణ ప్రాంతాలలో ఈ స్కీమ్‌ను మన ఊరు-మన బడి పేరుతో అమలు చేస్తుండగా, పట్టణ ప్రాంతాలలో మన బస్తి-మన బడి పేరుతో అమలు చేస్తున్నామన్నారు. ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలు మార్చేందుకే తెలంగాణ ప్రభుత్వం విద్యావ్యవస్థ పై అత్యధికంగా నిధులు వెచ్చించిందన్నారు. తొలుత ప్రభుత్వ, స్థానిక సంస్థలకు చెందిన పాఠశాలలో ఈ కార్యక్రమాన్ని అమలు చేస్తోందని, ఆయా పాఠశాలలో నీటి సౌకర్యంతో పాటు టాయిలెట్లు, విద్యుద్ధీకరణ, తాగునీటి సరఫరా, విద్యార్థులు, సిబ్బందికి సరిపడే ఫర్నీచర్ అందించడం, పాఠశాలలు మొత్తం నవీకరించడం, మరమ్మత్తులు చేయడం, కిచెన్లు ఏర్పాటు, డైనింగ్ హాళ్లు, శిథిలమైన గదుల స్థానంలో కొత్త క్లాస్ రూలు ఏర్పాటు చేయడం, డిజిటల్ విద్య వంటి వాటిని అమలు చేస్తోందన్నారు.ఈ సందర్భంగా జిల్లా ప్రజాపరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజ్ మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి మన ఊరు-మన బడి / మన బస్తీ- మన బడి కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. పట్టణ ప్రాంతాల్లో వైద్యానికి బస్తీ దవాఖానాలు ప్రారంభించినట్లు, విద్య, వైద్యం ప్రతి పేదవానికి ఉచితంగా అందాలని ప్రభుత్వం చర్యలు తీసుకుందని అన్నారు. నాణ్యతా ప్రమాణాలతో పనులు జరుగుతున్నట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో మొదటి విడతగా 426 పాఠశాలలను ఎంపిక చేసి అభివృద్ధి పనులు చేపట్టినట్లు తెలిపారు. 50 శాతం పాఠశాలలు మార్చి నెలాఖరుకు పనులు పూర్తి చేస్తామన్నారు. వచ్చే విద్యా సంవత్సరం ప్రారంభం నాటికి వంద శాతం పాఠశాలలు అన్ని పనులు పూర్తి స్థాయిలో పూర్తిచేసుకుని పునః ప్రారంభానికి సిద్ధం చేయాలన్నారు. రాష్ట్రంలో మన ఊరు-మన బడి / మన బస్తీ-మన బడి కార్యక్రమ అమలులో ఖమ్మం జిల్లా ప్రధమ స్థానంలో ఉందన్నారు. విద్యా, సంక్షేమం, మౌళిక సదుపాయాల అభివృద్ధి సంస్థ చైర్మన్ శుక్రవారం జిల్లా పర్యటన సందర్భంగా జిల్లాలో మన ఊరు-మన బడి కార్యక్రమ అమలుపై సంతృప్తి చెందారని, ఇతర జిల్లాలు ఖమ్మం ప్రగతిని ఆదర్శంగా తీసుకోవాలని తెలిపారని ఆయన అన్నారు.

ఈ సందర్భంగా నగర మేయర్ పునుకొల్లు నీరజ మాట్లాడుతూ, ప్రయివేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు అభివృద్ధి చెందుతున్నాయన్నారు. దీనికి ప్రచారం కల్పించి, పాఠశాలల్లో నమోదులు పెంచాలన్నారు. ఈ కార్యక్రమంలో సుడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్, ఖమ్మం మున్సిపల్ కమిషనర్ ఆదర్శ్ సురభి, స్థానిక కార్పొరేటర్ పగడాల శ్రీవిద్యా నాగరాజ్, జిల్లా విద్యాధికారి సోమశేఖర్ శర్మ, అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు ఉన్నారు.